# MEMORIAL HERMANN HEALTH SYSTEM పాలసీ

**పాలసీ శీర్షిక:** ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ

**ప్రచురణ తేది:** 12/19/2017

**వర్షన్:** 4

---

## పాలసీ లక్ష్యం:

Memorial Hermann Health System ("MHHS") హారిస్, మోంట్గోమేరీ, ఫోర్ట్ బెండ్ మరియు పరిసర మండలాలలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చేందుకు అంతర్గత రెవెన్యూ కోడ్ సెక్షన్ 501(c)(3)ని నిర్వహిస్తుంది. రోగి చెల్లింపు సామర్థ్యంతో సంబంధం లేకుండా అత్యవసర మరియు వైద్యపరమైన సేవలు అవసరం ఉన్న వారికి ఎటువంటి వివక్ష లేకుండా బీమా చేయని మరియు తగినంత బీమా లేని వ్యక్తులకు ఆర్థిక సహాయం రూపంలో కమ్యూనిటీ ప్రయోజనాలను అందించేందుకు MHHS కట్టుబడి ఉంది.

MHHS తన కమ్యూనిటీలోని వారికి ఆర్థిక సహాయాన్ని గుర్తించి అందించడానికి ఒక వ్యవస్థాత్మక పద్ధతిని అందించడం ఈ ఆర్థిక సహాయం పాలసీ (ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసి, "FAP") యొక్క లక్ష్యం.

## పరిధి:

MHHS హాస్పిటల్స్ 501(c)(3) సెక్షన్ ద్వారా నడుస్తున్న అన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన ఆసుపత్రి సదుపాయాలకు ఈ FAP వర్తిస్తుంది. వీటిలో ఈ క్రిందివి ఉన్నాయి:

Memorial Hermann Greater Heights Hospital

Memorial Hermann Katy Hospital

Memorial Hermann Memorial City Medical Center

Memorial Hermann – Texas Medical Center

- Memorial Hermann Cypress Hospital
- Memorial Hermann Orthopedic and Spine Hospital

Memorial Hermann Northeast Hospital

Memorial Hermann Rehabilitation Hospital Katy, L.L.C.

Memorial Hermann Southeast Hospital

- Memorial Hermann Pearland Hospital

Memorial Hermann Southwest Hospital

Memorial Hermann Sugar Land Hospital

Memorial Hermann The Woodlands Medical Center

TIRR Memorial Hermann

అవుట్ పేషెంట్ ఇమేజింగ్ సెంటర్లు, క్రీడా మందులు మరియు పునరావాస కేంద్రాలను మరియు ప్రొవైడర్-ఆధారిత అత్యవసర కేంద్రాలను, పైన జాబితా చేసిన ఆసుపత్రుల అవుట్ పేషెంట్ విభాగాలను MHHS ఆపరేట్ చేస్తుంది మరియు అవి ఈ FAP క్రింద కవర్ చేయబడతాయి.

ఈ FAP క్రింద కవర్ చేయబడే అవుట్ పేషెంట్ వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలను కూడా MHHS ఆపరేట్ చేస్తుంది

**పాలసీ ప్రకటన:**

1. MHHS యొక్క దయాభావం మరియు నాయకత్వ విలువలకు లోబడి ఇది అవసరంలో గల రోగులకు ఆర్థిక సహాయం అందించడమనేది MHHS యొక్క పాలసీ. అంతేకాకుండా MHHS ద్వారా అందించబడే అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణ కొరకు ఆర్థిక సహాయం మంజూరు చేయబడే ఫ్రేమ్‌వర్క్‌ను అందించడం కూడా ఈ FAP యొక్క ఉద్దేశ్యం.

2. ఈ FAP నిర్దిష్ట ప్రాతిపదిక మరియు దరఖాస్తు ప్రక్రియను గుర్తించడంతోపాటు MHHS ద్వారా సేవలను పొంది పూర్తిగా చెల్లించలేని వ్యక్తుల కొరకు ఆర్థిక సహాయాన్ని పొడిగిస్తుంది. కొందరు వ్యక్తులు ఉచిత సేవలను పొందడానికి ఊహించకనే అర్హులవుతారని గమనించండి (ప్రొసీజర్ విభాగం 4 చూడండి).

3. ఒక MHHS ఆసుపత్రి ద్వారా అందించబడే అన్ని అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణకు ఈ FAP వర్తిస్తుంది. ఈ FAP ఆసుపత్రి బయట వైద్య సేవలందించే ప్రదాతలపై ఎటువంటి బాధ్యతను ఉంచడం మరియు వారి వైద్య సేవలకు వర్తించడం వంటివి చేయదు. ఈ FAP లో భాగంగా ఆసుపత్రి సదుపాయంతోపాటు అత్యవసరమైన సేవలు లేదా ఇతర వైద్యపరమైన సంరక్షణ అందించేవారి జాబితా మరియు ఈ FAP లో భాగంగా సర్వీసులు కవర్ కాని ప్రొవైడర్ల జాబితా ఈ క్రింది మా వెబ్‌సైటులో మీరు చూడవచ్చు: http://www.memorialhermann.org/financialassistanceprogram/. అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో అభ్యర్థనపై ఉచిత పేపర్ కాపీలు కూడా అందుబాటులో ఉంటాయి. మెయిల్ లేదా (713) 338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలను పొందవచ్చు.

4. ఆర్థిక సహాయం యొక్క రాయితీ ఏమైనా ఉంటే ఆ మొత్తాన్ని లెక్కించడంలో MHHS ద్వారా ఉపయోగించబడే ప్రాతిపదికను MHHS ద్వారా సేవలందించబడే కమ్యూనిటీలో ఈ FAP ని విస్తృతంగా ప్రచారం చేయడానికి MHHS తీసుకునే చర్యలు ఆర్థిక సహాయం అర్హతను నిర్ధారించడం కొరకు MHHS ఉపయోగించే విధానం మరియు ఆర్థిక సహాయం దరఖాస్తు పద్ధతిని FAP వివరిస్తుంది. చెల్లింపు చేయని సందర్భాలలో MHHS తీసుకోగల చర్యలు వేరొక పాలసీ, MHHS బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీలో వివరించబడ్డాయి ఈ పాలసీని MHHS వెబ్‌సైట్‌లో బిల్లింగ్ మరియు సేకరణల పాలసీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు: http://www.memorialhermann.org/financialassistanceprogram/, లేదా అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఉచిత పేపర్ కాపీ అందుబాటులో ఉంది. మెయిల్ లేదా (713) 338-5502 లేదా 1-800-5262121కి కాల్ చేసి, 5ని నొక్కడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలను పొందవచ్చు.

5. ఆర్థిక సహాయానికి అర్హత పొందేందుకుగానూ, రోగులు (అర్హత ఉందో లేదో గుర్తించలేని రోగులు) ఆర్థిక సహాయ దరఖాస్తుని తప్పనిసరిగా పూరించి సంబంధిత ఆవశ్యక పత్రాలు ఏవైనా ఉన్నట్లయితే వాటితో సహా తమ దరఖాస్తుని సమర్పించవలసి ఉంటుంది. మీరు ఆర్థిక సహాయం అభ్యర్థించిన సర్వీసుల కొరకు పంపిన మొదటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ యొక్క తేదీ తర్వాత 240 రోజులు మించకముందు ఆర్థిక సహాయం దరఖాస్తుని పంపాల్సి ఉంటుంది. ప్రొసీజర్ విభాగం 9 లో వివరించిన విధంగా మినహాయింపులు మంజూరు చేయబడవచ్చు. ఈ FAP లోని ఏది కూడా

ప్రస్తుతం అమలులో ఉన్న లేక భవిష్యత్తులో అమలయ్యే సమాఖ్య, రాష్ట్ర లేదా స్థానిక చట్టాలు లేదా నిబంధనల కన్నా ప్రాధాన్యతను తీసుకోదు.

6. వర్తించే ఆర్థిక సహాయం రాయితీ వర్తింపజేసిన తర్వాత బాకీ ఉన్న మొత్తం కన్నా రోగి ఎక్కువగా చెల్లిస్తే అది అన్ని అర్హత గల సంరక్షణ ఘటనలకు తిరిగి ఇవ్వబడుతుంది.

7. FAP అర్హతను నిర్ణయించడానికి MHHS సహేతుకమైన ప్రయత్నాలను చేసిందో లేదో నిర్ణయించడానికి తుది అధికారం MHHS రోగి వ్యాపార సేవల కార్యాలయానికి ఉంటుంది. MHHS యొక్క దయాభావం మరియు నాయకత్వ విలువలకు అనుగుణంగా MHHS యొక్క కమ్యూనిటీకి ప్రయోజనం కలిగించడం కొరకు ఉద్దేశించబడింది. ఈ FAP యొక్క ఉనికి, ఏ నిర్దిష్ట రోగికి కూడా ఆర్థిక సహాయం యొక్క ఆఫరును ఏర్పరచదు మరియు ఎలాంటి ఒప్పందపరమైన హక్కులను లేదా బాధ్యతలను కల్పించదు. ఈ FAP భవిష్యత్తులో MHHS ద్వారా సవరించబడవచ్చు మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు లేదా వారిచే నియోగింపబడిన వారి యొక్క స్వంత విచక్షణ మేరకు ఆమోదించబడవచ్చు.

8. ఇక్కడ పేర్కొన్న పాలసీలు మరియు విధానాలు టెక్సాస్ రాష్ట్రం యొక్క నిబంధనలు మరియు ఇంటర్నల్ రెవెన్యూ కోడ్ మరియు సంబంధిత మార్గదర్శకత్వం యొక్క సెక్షన్ 501(r) కు అనుగుణంగా ఉద్దేశించబడ్డాయి.

**<u>షరతులు మరియు నిర్వచనములు:</u>**

1. *దరఖాస్తు*: అంటే ఆర్థిక సహాయం కోరుతూ రోగిచే పూర్తి చేయబడే దరఖాస్తు.

2. *దరఖాస్తు చేసే వ్యవధి:* దరఖాస్తు చేసే సమయంలో, ఆర్థిక సహాయం కోరుతూ చేసే దరఖాస్తును MHHS స్వీకరించి ప్రాసెస్ చేస్తుంది. దరఖాస్తు వ్యవధి వ్యక్తికి సంరక్షణ అందించిన తేదీతో ప్రారంభమై సంరక్షణకు సంబంధించిన మొదటి బిల్లింగ్ స్టేట్‌మెంట్ యొక్క తేదీ తర్వాతి 240వ రోజుతో ముగుస్తుంది.

3. *సాధారణంగా బిల్ చేయబడిన మొత్తాలు (AGB)*: ఆర్థిక సహాయానికి అర్హులైన రోగులు పొందేటువంటి అత్యవసర లేదా వైద్య సహాయాలకుగానూ బీమా కలిగి ఉండే వ్యక్తుల కంటే ఎక్కువ మొత్తాలకు బిల్ (AGB) చేయబడరు.

a. MHHS యొక్క AGB శాతం “లుక్-బ్యాక్” పద్ధతిని ఉపయోగించి లెక్కించబడుతుంది, ఇది అనుమతించబడిన సర్వీస్ చెల్లింపు కొరకు మెడికేర్ ఫీజు యొక్క మొత్తాన్ని మునుపటి 12-నెలల వ్యవధికి క్లెయిమ్ చేసిన మొత్తం స్థూల చార్జీలతో భాగించగా వచ్చేదానికి సమానంగా ఉంటుంది. రోగులకు AGB కన్నా ఎక్కువగా ఛార్జీ చేయబడలేదని నిర్ధారించడానికి ఆర్థిక సహాయానికి అర్హులు గల రోగులకు అందించే రాయితీలు AGB శాతం పరిమితులకు ప్రతిగా సమీక్షించబడతాయి.

b. AGB శాతాలను FAP యొక్క ఎగ్జిబిట్ ఎ - ఎగ్జిబిట్ A – అమౌంట్స్జనరల్లీబిల్డ్అమౌంట్స్ సాధారణ లెక్కింపుని  ఉపయోగించి కనుగొనవచ్చు.

c. సవరించిన AGB శాతాలు సంవత్సరానికి ఒకసారి లెక్కించబడుతాయి మరియు క్యాలెండర్ సంవత్సరం ప్రారంభం అయిన తర్వాత 120వ రోజునుండి వర్తించబడతాయి.

4. *కుటుంబం యొక్క వార్షిక స్థూల ఆదాయం:* పన్నులు తీసేయడానికి ముందు అన్ని మూలాల నుండి కుటుంబ వార్షిక సంపాదనల మొత్తం మరియు నగదు ప్రయోజనాలు, పిల్లల మద్దతు కొరకు చేసిన చెల్లింపులు మినహాయించుకొని, యునైటెడ్ స్టేట్స్ ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసుకు నివేదించవలసి ఉంటుంది. కుటుంబ ఆదాయంలో ఇవన్నీ ఉంటాయి, కానీ వీటికే పరిమితం కాకుండా, సంపాదనలు, నిరుద్యోగ భృతి, కార్మిక భృతి, సామాజిక భద్రత, అనుబంధ భద్రతా ఆదాయం, ప్రభుత్వ సహాయం, ప్రముఖుల చెల్లింపులు, జీవించియున్నవారి ప్రయోజనాలు, పింఛను లేదా ఉద్యోగ విరమణ ఆదాయం, వడ్డీ, డివిడెండ్స్, భరణం, పిల్లల మద్దతు మరియు ఇతర మూలాలు కూడా ఉంటాయి.

5. *నియోజిత సేవలు*: తక్షణ శ్రద్ధ అవసరం లేని స్థితికి చికిత్స చేసే సర్వీసులు. నియోజిత సేవలలో రోగికి ప్రయోజనకరంగా ఉన్న విధానాలు, కానీ, అత్యవసరం కానివి మరియు వైద్యపరంగా అవసరమైన సర్వీసులు మరియు కేవలం కనబడే తీరును మెరుగుపరచడం కొరకు చేసే కాస్మొటిక్ మరియు దంత సర్జరీ వంటి వైద్యపరం కాని అవసరమైన సర్వీసులు లేదా సాధారణంగా ఆరోగ్య బీమా ప్లాన్ల కింద వర్తింపు లేని ఇతర నియోజిత విధానాలు, వైద్యపరంగా అవసరం లేని నియోజిత సేవలు ఆర్థిక సహాయం కొరకు పరిగణించబడవు.

6. *అత్యవసర సర్వీసులు:* తక్షణ వైద్య సహాయం అందకపోతే సహేతుకంగా వ్యక్తి (గర్భిణి విషయంలో, మహిళ లేదా గర్భస్థ శిశువు) యొక్క ఆరోగ్యాన్ని తీవ్రమైన ప్రమాదంలో పడేసేటువంటి ఫలితం కలిగించే, లేదా శరీర విధులకు తీవ్రమైన వైఫల్యం కలిగించే లేదా ఏదైనా శరీర అవయవం లేదా భాగం తీవ్రంగా పనిచేయలేకపోవడం వంటి తగిన తీవ్రత (తీవ్రమైన నొప్పితో సహా) యొక్క తీవ్రమైన లక్షణాలతో వైద్య స్థితి కొరకు రోగికి అందించే సేవలను సహేతుకంగా ఆశించవచ్చు.

7. *అసాధారణ వసూలు చర్యలు (ఎక్స్‌ట్రార్డినరీ కలెక్షన్ ఆక్షన్స్) (ECAs):* ఇవి చట్టపరమైన లేదా న్యాయ ప్రక్రియ అవసరమైన కలెక్షన్ చర్యలు, మరియు మరొక పక్షానికి రుణాన్ని అమ్మడం లేదా క్రెడిట్ ఏజన్సీలు లేదా బ్యూరోలకు ప్రతికూల సమాచారాన్ని నివేదించడం వంటి ఇతర కార్యకలాపాలు కూడా ఇందులో ఉండవచ్చు. ECAలలో MHHS జోక్యం చేసుకోదు, లేదా దాని కలెక్షన్ వెండర్లను ECAలలో జోక్యం చేసుకోవడానికి అనుమతించదు. MHHS యొక్క సేకరణ పాలసీల గురించి మరింత సమాచారం MHHS యొక్క ఈ పాలసీ యొక్క ప్రత్యేక MHHS బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీలో కనుగొనవచ్చు; బిల్లింగ్ మరియు సేకరణల పాలసీ; ఈ పాలసీ యొక్క ఉచిత కాపీలు ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయి: http://www.memorialhermann.org/financialassistanceprogram/లేదా ఉచిత పేపర్ కాపీలు అభ్యర్థనపై అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో లేదా (713) 338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవడం ద్వారా అందుబాటులో ఉంటాయి.

8. *కుటుంబం*: రోగి, రోగి యొక్క జీవిత భాగస్వామి/సివిల్ యూనియన్ భాగస్వామి, రోగి యొక్క తల్లిదండ్రులు లేదా సంరక్షకులు (రోగి మైనర్ అయిన పక్షములో), మరియు రోగి యొక్క లేదా తల్లిదండ్రుల యొక్క ఆదాయ పన్ను రిటర్నుపై పేర్కొన్న ఆధారపడినవారు లేదా రోగి యొక్క లేదా అతని/ఆమె యొక్క తల్లిదండ్రుల లేదా సంరక్షకుల ఇంట్లో నివసిస్తున్నవారు.

9. *సమాఖ్య పేదరిక స్థాయి ("FPL"):* వ్యక్తి పేదరికం ప్రారంభంలో ఉన్నాడని భావించబడే ఆదాయ స్థాయి. ఈ ఆదాయ స్థాయి కుటుంబం యొక్క పరిమాణం ప్రకారం తేడాగా ఉంటుంది. యునైటెడ్ స్టేట్స్ ఆరోగ్య విభాగం మరియు మానవ సేవల ద్వారా పేదరిక స్థాయి సంవత్సరానికి ఒకసారి అప్‌డేట్ చేయబడుతుంది మరియు సమాఖ్య రిజిస్టరులో ప్రచురింపబడుతుంది. ఈ FAP యొక్క ఉద్దేశ్యాల కొరకు, ప్రచురింపబడిన ఈ మార్గదర్శకాలలో సూచించబడిన పేదరిక స్థాయి స్థూల ఆదాయాన్ని సూచిస్తుంది. ఈ FAP ఉద్దేశ్యాల కొరకు ఉపయోగించబడే FPL సంవత్సరానికి

ఒకసారి అప్‌డేట్ చేయబడుతుంది.

a. ప్రస్తుత FPLలను ఎగ్జిబిట్ బి - FAP యొక్కసమాఖ్య పేదరిక మార్గదర్శకాలలో ఎగ్జిబిట్ B - ఫెడరల్ పావర్టీ గైడ్‌లైన్స్ కనుగొనవచ్చు.

10. *ఆర్థిక సహాయం*: ఆర్థిక సహాయం అంటే రోగులకు ఆసుపత్రి సెట్టింగులో MHHS ద్వారా అందించబడే వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు అత్యవసర సేవలు కొరకు అవసరమైన ఆర్థిక వనరులు పొందడంలో వారికి సహాయపడడం కొరకు FAP లో పేర్కొన్న నిర్దిష్ట ఆర్థిక మరియు ఇతర అర్హత ప్రాతిపదిక గల రోగులకు MHHS అందించే సహాయం. అర్హత గల రోగులలో బీమా లేని రోగులు, తక్కువ ఆదాయం గల రోగులు మరియు పాక్షిక కవరేజ్ ఉన్నవారు, వారి వైద్య బిల్లులలో కొన్ని లేదా మిగిలిన వాటికి చెల్లించలేని వారు కానీ పాక్షిక కవరేజ్ ఉన్నవారుగానీ ఉండవచ్చు.

11. *వైద్యపరంగా అవసరమైన సర్వీసులు*: వ్యాధి నిర్ధారణ, నేరుగా సంరక్షణ మరియు ఒక వైద్య స్థితికి చికిత్స అందించే, స్థానిక ప్రదేశంలో మంచి వైద్య విధానం యొక్క ప్రాతిపదికకు తగినవి, మెడికేర్ మరియు మెడికెయిడ్ ప్రోగ్రాంల ద్వారా వైద్యపరంగా అవసరమైనవిగా పరిగణించబడేవి మరియు కవర్ చేయబడేవి మరియు ప్రధానంగా రోగి లేదా వైద్యుని సౌకర్యం కొరకు కాని సర్వీసులు మరియు సరఫరాలు. వైద్యపరంగా అవసరమైన సర్వీసులలో కాస్మెటిక్ సర్జరీ లేదా సామాజిక, విద్యా, లేదా వృత్తిపరమైన సర్వీసుల వంటి వైద్యపరం కాని సర్వీసులు ఉండవు.

12. *వాడుక భాష సారాంశం ("PLS"):* MHHS యొక్క FAP లో క్రిందివి ఉన్నాయి: (a) అర్హతా అవసరాలు మరియు ఇవ్వబడే సహాయం యొక్క క్లుప్తమైన వివరణ;
(b) ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు పొందగల వెబ్‌సైట్ల జాబితా మరియు భౌతిక ప్రదేశాలు;
(c) FAP యొక్క ఉచిత పేపర్ కాపీ ఎలా పొందాలో సూచనలు; (5) దరఖాస్తు ప్రక్రియతో సహాయం కొరకు సంప్రదింపు సమాచారం; (6) అందుబాటులో గల FAP మరియు సంబంధిత డాక్యుమెంట్ల భాషా అనువాదాలు; మరియు (7) ఆర్థిక సహాయం కొరకు నిర్ణయించబడిన రోగులు అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసుల కొరకు సాధారణంగా బిల్ చేయబడిన మొత్తాల కన్నా ఎక్కువ ఛార్జీ చేయబడరని తెలిపే ధృవీకరణ ప్రకటన.

13. *ఊహించదగిన అర్హత లేదా ఊహాపరంగా అర్హులు*: ఆర్థిక సహాయ అర్హత అనేది, ఒక ఆర్థిక సహాయం దరఖాస్తు పూర్తి కాకుండా ఒక బీమాలేని రోగి యొక్క భాగంగా ఆర్థిక అవసరం చూపేందుకు నిర్ణయం నిర్దిష్ట ప్రాతిపదికకు సూచనగా చేయబడేది.

14. *సహేతుకమైన ప్రయత్నాలు:* రోగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడానికి ముందు రోగికి FAP యొక్క వాడుక భాష సారాంశాన్ని అందివ్వడం ద్వారా MHHS యొక్క FAP గురించి రోగికి నోటిఫికేషన్ అందివ్వడానికి MHHS సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. అంతేకాకుండా, MHHS యొక్క FAP గురించి రోగులకు తెలియజేయడానికి MHHS క్రిందిచర్యలు తీసుకుంటుంది:

   a. *అసంపూర్ణ దరఖాస్తులు:* ఒక రోగి మరియు/లేదా కుటుంబం అసంపూర్ణమైన దరఖాస్తులను సమర్పించినట్లయితే, డాక్యుమెంటేషన్ అవసరమైన అదనపు సమాచారం లేదా డాక్యుమెంటేషన్‌లను పేర్కొంటూ MHHS ఒక లిఖితపూర్వక నోటిఫికేషన్‌ను అందిస్తుంది.

   b. *పూర్తి అయిన దరఖాస్తులు:* ఒకవేళ రోగి మరియు/లేదా కుటుంబం పూర్తి అయిన ఆర్థిక సహాయం దరఖాస్తును ఇచ్చినట్లయితే, రోగి ఆర్థిక సహాయం కొరకు అర్హులా కాదా అనే నిర్ణయాన్ని తెలియజేస్తూ MHHS సకాలములో లిఖితపూర్వక నోటిఫికేషన్ అందిస్తుంది మరియు నిర్ణయాన్ని (వర్తిస్తే, రోగి ఏ సహాయానికి అర్హులో తెలియజేయడంతో సహా) మరియు ఈ నిర్ణయం పట్ల ఆధారాలను లిఖితపూర్వకంగా రోగికి తెలియజేస్తుంది. ఈ నోటిఫికేషన్‌లో ఆర్థిక సహాయ శాతం మొత్తము (ఆమోదించిన దరఖాస్తుల కొరకు) లేదా తిరస్కరణ కొరకు కారణం(కారణాలు) మరియు వర్తించినచోట రోగి మరియు/లేదా కుటుంబం నుండి ఆశించబడే చెల్లింపు ఉంటాయి. పూర్తి అయిన దరఖాస్తు యొక్క మూల్యీకరణ సమయంలో రోగి మరియు/లేదా కుటుంబం స్టేట్‌మెంట్లను అందుకుంటూ ఉంటారు.

   c. *రోగి స్టేట్‌మెంట్స్:* రోగి యొక్క అకౌంట్ మరియు బాకీ ఉన్న మొత్తం వివరిస్తూ MHHS స్టేట్‌మెంట్లను వరుసగా పంపిస్తుంది. రోగి స్టేట్‌మెంట్స్ లో, రోగికి అందుబాటులో గల ఏవైనా బీమా కవరేజి గురించి MHHS కి తెలియజేయవలసిన బాధ్యత రోగిదేనని పేర్కొనే అభ్యర్థనతోపాటు, MHHS యొక్క FAP, ఆర్థిక సహాయం అడగడం కొరకు ఒక టెలిఫోన్ నంబరు, FAP డాక్యుమెంట్లు పొందే వెబ్‌సైట్ అడ్రసు ఉంటాయి.

   d. *MHHS Website:* ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHHS యొక్క వెబ్‌సైట్ లో బాగా కనబడే ప్రదేశంలో

నోటీసును పోస్ట్ చేస్తుంది. FAP ప్రకారం ఎవరు అర్హులు మరియు ఎవరు అర్హులు కారు అనే ప్రొవైడర్ల జాబితాతో వాడుక భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు బిల్లింగ్ మరియు సేకరణ పాలసీని MHHS వెబ్‌సైటుపై MHHS, FAP బిల్లింగ్ మరియు సేకరణల పాలసీ ని పోస్ట్ చేస్తుంది: http://www.memorialhermann.org/financialassistanceprogram/. కోరిన మీదట, అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను MHHS అందుబాటులో ఉంచుతుంది.

15. *తగిన బీమాలేని రోగి:* బీమా యొక్క పాలసీ కింద రోగి పూర్తిగా లేదా పాక్షికంగా కవర్ అయినట్లయితే, అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సంరక్షణ అందుకోవడం వలన, అందుకున్న సంరక్షణకు మిగిలిన బ్యాలెన్స్ చెల్లించడానికి వారి సామర్థ్యాన్ని మించిపోయే ఖర్చులు గల ఒక రోగి.

16. *బీమాలేని రోగి*: MHHS ద్వారా అందించబడే ఆరోగ్య సంరక్షణ సర్వీసుల కొరకు రోగి ద్వారా పొందిన లేదా ఇతర మూలాల నుండి పొందిన డాక్యుమెంట్లు మరియు, సమాచారం ఆధారంగా MHHS నిర్ణయించిన ప్రకారం ఒక ఆరోగ్య బీమా పాలసీ కింద పూర్తిగా లేదా పాక్షికంగా కవర్ కాని రోగి మరియు ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య బీమా ఆరోగ్య ప్రయోజనం లేదా ఇతర ఆరోగ్య కవరేజీ ప్రోగ్రాం (వీటికే పరిమితం కాకుండా, వీటితో పాటు ప్రైవేట్ బీమా, మెడికేర్ లేదా మెడికాయిడ్ లేదా నేర బాధితుల సహాయం) కింద ప్రయోజనం పొందే లబ్దిదారు కానివారు మరియు కార్మిక నష్ట పరిహారం, ఆటోమొబైల్ బీమా, ఇతర మూడవ పక్షం బీమా లేదా బాధ్యత కింద గాయం ఖర్చుల కొరకు తిరిగి భర్తీ చేయబడని వారు.

**<u>సమీక్ష ప్రాతిపదిక:</u>**

1. *కమ్యూనికేషన్*: ఆర్థిక సహాయం యొక్క అందుబాటు గురించి మన రోగులు, కుటుంబాలు మరియు విశాలమైన కమ్యూనిటీకి తెలిసేలా చేయడం కొరకు, ఆర్థిక సహాయం యొక్క అందుబాటు గురించి MHHS కు వచ్చే రోగులకు మరియు సందర్శకులకు తెలియజేయడానికి మరియు ప్రతీ ఆసుపత్రి వద్ద సేవలందించే విస్తృతమైన కమ్యూనిటీ సభ్యులకు ఈ FAP విస్తృతంగా ప్రచారం చేయడానికి MHHS అనేక చర్యలు తీసుకుంటుంది. ఈ చర్యలలో ఈ క్రిందివి ఉన్నాయి:

a. *రోగి సమ్మతి:* ఆరోగ్య సంరక్షణ సేవల కొరకు రిజిస్ట్రేషన్ పై సంతకం చేసిన ఆరోగ్య సంరక్షణ సమ్మతిలో ఒకవేళ స్వచ్ఛంద సేవలు అవసరమైతే, అర్హత నిర్ధారణ అనేది ఆసుపత్రిలో చేరిన తర్వాత, లేదా ఐటమైజ్డ్ బిల్ లేదా స్టేట్‌మెంట్ ను అందుకున్న తర్వాత అభ్యర్థించబడుతుంది అని తెలిపే స్టేట్‌మెంట్ ఉంటుంది.

b. *ఆర్థిక కౌన్సెలింగ్:* MHHS రోగులకు వారి ఆసుపత్రి బిల్లులో భాగాన్ని చెల్లించడంలో ఇబ్బంది అనిపిస్తే వారు వారి ఆసుపత్రి ఆర్థిక కౌన్సెలర్ నుండి సమాచారాన్ని పొందాలని ప్రోత్సహించబడతారు. బీమా లేని వారు, తగిన బీమా లేనివారు లేదా మేము అందించే ఆరోగ్య సంరక్షణ సేవలకు చెల్లించడంతో సంబంధం గల ఇతర ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొంటున్న రోగులకు సహాయం చేయడానికి మా ఆర్థిక కౌన్సెలర్లు ప్రతీ ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వం నిధులు ఇచ్చే వివిధ ప్రోగ్రాంల కొరకు రోగులకు అర్హతను ఆర్థిక కౌన్సెలర్లు పరిశీలించవచ్చు, కార్మిక నష్టపరిహారం లేదా బాధ్యతా దావాకు సహాయం చేయవచ్చు, పొడిగించబడిన సమయ చెల్లింపు ప్లాన్ ఏర్పరచవచ్చు లేదా ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేయడానికి రోగులకు సహకరించవచ్చు.

c. *వాడుక భాష సారాంశం మరియు దరఖాస్తు:* సర్వీసు యొక్క ప్రారంభ ఆచరణ సమయంలో వీలైనంత త్వరగా అందరు రోగులందరికీ MHHS యొక్క FAP యొక్క సాదాసీదా భాషా సారాంశాన్ని మరియు ఆర్థిక సహాయం దరఖాస్తు యొక్క పేపర్ కాపీని అందుబాటులో ఉంచుతారు. కోరిన మీదట, అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను MHHS అందుబాటులో ఉంచుతుంది. మెయిల్ లేదా 713-338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలను పొందవచ్చు.

d. *అనువాదం చేసిన కాపీలు అందుబాటులో ఉన్నాయి*: MHHS, తన FAP, సాదాసీదా భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు బిల్లింగ్ మరియు సేకరణలు పాలసీ బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీలను దాని ఆసుపత్రి సదుపాయాల ద్వారా సేవలందించబడుతున్న కమ్యూనిటీ యొక్క ఐదు (5%) శాతం తక్కువగా గల పరిమిత ఇంగ్లీష్ నిపుణులైన వ్యక్తులు లేదా 1,000 వ్యక్తుల కొరకు అనువాదం

చేస్తుంది. అభ్యర్థనపై, MHHS వెబ్‌సైట్ మరియు అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఈ డాక్యుమెంట్ల యొక్క ఉచిత పేపర్ కాపీలను MHHS అందుబాటులో ఉంచుతుంది. మెయిల్ లేదా 713-338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలను పొందవచ్చు.

e. సైనేజ్: అన్ని ఆర్థిక సహాయ సైనేజ్ MHHS అత్యవసర విభాగం మరియు రిజిస్ట్రేషన్ ప్రదేశాలతో సహా కానీ వీటికే పరిమితం కాకుండా, ప్రజలకు కనబడే ప్రదేశాలలో స్పష్టంగా పోస్ట్ చేయబడతాయి. ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని మరియు మరింత సమాచారం కొరకు ఆర్థిక కౌన్సెలరును సంప్రదించడానికి ఫోన్ నంబరును ఈ సైనేజ్ సూచిస్తుంది.

f. *వెబ్‌సైట్:* ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHHS యొక్క వెబ్‌సైట్ లో బాగా కనబడే ప్రదేశంలో నోటీసును పోస్ట్ చేస్తుంది. FAP ప్రకారం ఎవరు కవర్ అవుతారు మరియు ఎవరు కవర్ కారు అనే ప్రొవైడర్ల జాబితాతో MHHS దాని FAPని, సాదాసీదా బిల్లింగ్ మరియు సేకరణల పాలసీ భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీ లను MHHS వెబ్‌సైటుపై పోస్ట్ చేస్తుంది: http://www.memorialhermann.org/financialassistanceprogram/

g. *రోగి బిల్లులు మరియు స్టేట్‌మెంట్స్:* రోగి స్టేట్‌మెంట్స్ లో రోగికి అందుబాటులో గల ఏవైనా బీమా కవరేజి గురించి MHHS కి తెలియజేయవలసిన బాధ్యతరోగిదేనని అభ్యర్థన; మరియు MHHS FAP యొక్క నోటీసు ఉంటుంది, ఆర్థిక సహాయం అడగడానికై ఒక టెలిఫోన్ నంబరు, మరియు ఆర్థిక సహాయం డాక్యుమెంట్లు పొందడానికి వెబ్‌సైట్ అడ్రసు ఉంటాయి.

h. మెయిల్ లేదా ఫ్యాక్స్: రోగులు ఈ డాక్యుమెంట్ల ఉచిత కాపీల కొరకు లిఖితపూర్వక అభ్యర్థనను మరియు వ్యక్తి యొక్క పూర్తి పేరు మరియు MHHS ఈ కాపీలను ఎక్కడికి పంపాలో ఆ మెయిలింగ్ అడ్రసును కింది అడ్రసుకు మెయిల్ లేదా ఫ్యాక్స్ చేయవచ్చు.

Memorial Hermann Health System

Attn: Financial Assistance

909 Frostwood

Suite 3:100

Houston, Texas 77024

ఫ్యాక్స్: 713-338-6500

2. *అర్హత నిర్ధారణ:* ఆర్థిక అవసరం యొక్క ఒక వైయక్తిక విశ్లేషణతో కూడి ఉండే విధానాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం నిర్ధారించబడుతుంది. ఆ విధానాలు క్రింద వివరించబడ్డాయి:

    a. ఈ క్రింది ప్రొసీజర్ సెక్షన్ 4 లో వివరించిన ప్రాతిపదికకు అనుగుణంగా ముందస్తు అర్హత నిర్ధారణ పూర్తి చేయబడుతుంది. ఆర్థిక సహాయం కొరకు ఒక రోగి ఊహాత్మకంగానే అర్హులైన పక్షములో, ఆర్థిక సహాయం దరఖాస్తు అవసరం లేదు. అయినప్పటికీ, స్క్రీనింగ్ ప్రక్రియలో రోగి లేదా హామీదారు సహకరించాలని మరియు ముందస్తు అర్హతను నిర్ణయించడంలో సంబంధం గల వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం మరియు డాక్యుమెంటేషన్ ఇవ్వవలసిందిగా ఆశించబడుతోంది;

    b. ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ, దీనిలో ఆర్థిక అవసరం యొక్క నిర్ణయాన్ని తీసుకోవడంతో ససంబంధం గల వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం మరియు డాక్యుమెంటేషన్ కొరకు సహకరించవలసిందిగా రోగి లేదా హామీదారు నుండి ఆశించబడుతోంది;

    c. రోగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడానికి ముందు రోగికి FAP యొక్క వాడుక భాష సారాంశంలో MHHS యొక్క FAP గురించి రోగికి నోటిఫికేషన్ ఇవ్వడంతో సహా ఒక వ్యక్తి FAP కి అర్హులా కాదా అని నిర్ణయించడంలో MHHS సహేతుకమైన ప్రయత్నాలు చేస్తుంది. అంతేకాకుండా, MHHS యొక్క FAP గురించి రోగులకు తెలియజేయడానికి MHHS ఈ క్రింది చర్యలు తీసుకుంటుంది:

        i. *అసంపూర్ణ దరఖాస్తులు:* ఒకవేళ రోగి మరియు/లేదా కుటుంబం ఒక అసంపూర్ణమైన దరఖాస్తును సమర్పిస్తే, ప్రారంభ దరఖాస్తు అందుకున్న నలభై

ఐదు (45) రోజులలోగా, ఎటువంటి అదనపు సమాచారం లేక డాక్యుమెంటేషన్ అవసరమో వివరిస్తూ MHHS ఒక లిఖితపూర్వక నోటిఫికేషన్‌ను అందజేస్తుంది.

ii. *రోగి స్టేట్‌మెంట్స్:* అందుబాటులో గల ఏవైనా ఆరోగ్య బీమా కవరేజీ గురించి MHHS కి తెలియజేయవలసిన బాధ్యత రోగిదేనని తెలిపే స్టేట్‌మెంట్ రోగి స్టేట్ మెంట్స్ లో ఉంటుంది మరియు MHHS FAP యొక్క నోటీసు, ఆర్థిక సహాయం అడగడానికై ఒక టెలిఫోన్ నంబరు మరియు ఆర్థిక సహాయం డాక్యుమెంట్లు పొందగల వెబ్‌సైట్ అడ్రసు ఉంటాయి.

iii. *MHHS వెబ్‌సైట్:* ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియ యొక్క వివరణతో, ఆర్థిక సహాయం అందుబాటులో ఉందని MHHS యొక్క వెబ్‌సైట్ లో బాగా కనబడే ప్రదేశంలో నోటీసును పోస్ట్ చేస్తుంది. MHHS వెబ్‌సైట్ పై: http://www.memorialhermann.org/financialassistanceprogram/, FAP ప్రకారం ఎవరు కవర్ అవుతారు మరియు ఎవరు కవర్ కారు అనే ప్రొవైడర్ల జాబితాతో MHHS దాని FAPని, సాదాసీదా భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు దాని బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీని వెబ్ సైటుపై పోస్ట్ చేస్తుంది: బిల్లింగ్ మరియు సేకరణల పాలసీ.

iv. అభ్యర్థనపై అందుబాటులో గల డాక్యుమెంట్లు: FAP ప్రకారం ఎవరు అర్హులు అవుతారు మరియు ఎవరు అర్హులు కారు అనే ప్రొవైడర్ల జాబితాతో MHHS దాని FAPని వాడుక భాష సారాంశం, ఆర్థిక సహాయం దరఖాస్తు మరియు దాని బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీ ల యొక్క ఉచిత పేపర్ కాపీలు అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో అభ్యర్థనపై బిల్లింగ్ మరియు సేకరణలు పాలసీ అందుబాటులో ఉంటాయి.

d. ట్రాన్స్‌యూనియన్ లేదా ఎక్స్‌పీరియన్ ద్వారా క్రెడిట్ స్కోర్లతో సహా రోగి లేదా హామీదారు యొక్క చెల్లింపు సామర్థ్యాన్ని అందించే బయటి బహిరంగంగా అందుబాటులో గల సమాచార మూలాల ఉపయోగం;

e. MHHS వద్ద అందించబడిన మునుపటి సేవల కొరకు అందుకోవాల్సియున్న రోగి యొక్క బాకీ ఖాతాలు మరియు రోగి యొక్క చెల్లింపు లేదా తీర్చని ఋణం చరిత్ర యొక్క ఒక సమీక్ష;

f. MHHS ద్వారా అందించబడే ఆర్థిక సహాయ స్థాయిలు ఆదాయం, కుటుంబ పరిమాణం మరియు FPL పై ఆధారపడి ఉంటాయి. ఆర్థిక సహాయం కొరకు బీమా లేని లేదా తగినంతగా బీమా లేని రెండు రకాల రోగులూ దరఖాస్తు చేసుకోవచ్చు; మరియు

g. ఆర్థిక సహాయం కొరకు రోగి యొక్క అర్హత ఈ క్రింది ప్రాతిపదికపై ఆధారపడి ఉంటుంది మరియు రోగి యొక్క ఆర్థిక స్థితిపై, ఆర్థిక పరిస్థితులను తొలగించడం మరియు మూడవ పక్ష ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల లభ్యత ఆధారపడి తేడాగా ఉంటుంది. సమాఖ్య ప్రభుత్వం ద్వారా FPL మార్గదర్శకాలు ప్రచురింపబడిన తర్వాత అర్హత మార్గదర్శకాలు సంవత్సరానికి ఒకసారి సవరించబడుతాయి. క్రింద పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం అధిక ఆదాయం గల కుటుంబాలు చెల్లింపు ప్లాన్ పరిగణన కొరకు స్క్రీన్ చేయబడవచ్చు.

3. *రోగి ఆర్థిక సహాయం అర్హత*: ఆర్థిక సహాయం కొరకు అర్హత సాధించిన బీమా లేని లేక తగినంత బీమా లేని రోగులకు అందించే రాయితీలను నిర్ణయించడానికి FPLs పై ఆధారపడి క్రింది ప్రాతిపదిక ఉపయోగించబడుతుంది. తగిన బీమా లేని రోగులు తప్పనిసరిగా ఛారిటీ కొరకు అర్హులు కావడానికి ముందు వారి బీమా బిల్ చేయించుకుని ఉండాలి. రోగులకు AGB కన్నా ఎక్కువగా చార్జి చేయబడలేదని నిర్ధారించడానికి ఆర్థిక సహాయానికి అర్హులు గల రోగులకు అందించే రాయితీలు AGB శాతం పరిమితులకు ప్రతిగా సమీక్షించబడతాయి.

a. **ఉచిత సంరక్షణ**:

i. ఒకవేళ బీమాలేని రోగి యొక్క వార్షిక స్థూల కుటుంబ ఆదాయం, స్థూల ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టికలో పేర్కొన్న విధంగా ప్రస్తుత సమాఖ్య పేదరిక మార్గదర్శకాల యొక్క రెండు వందల (200%) శాతానికిసమానం లేదా తక్కువ ఉంటే, రోగి (ఎగ్జిబిట్ A - అమౌంట్స్ జనరలీ బిల్డ్ లేదా ఇతర బాధ్యతాయుత పక్షములెక్కింపు) ఉచిత సంరక్షణకు (100% రాయితీ) అర్హులవుతారు మరియు అకౌంట్ బ్యాలెన్స్ యొక్క ఏ భాగానికి కూడా రుణపడి ఉండరు.

ii. మెడికేర్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కవరేజి గల రోగులు మరియు మెడికెయిడ్ ద్వారా ద్వితీయ కవరేజికి అర్హులైనవారు మెడికెయిడ్ బిల్ చేసిన తర్వాత ఉన్న ఏ

బ్యాలెన్స్ పైన అయినా వంద (100%) శాతం రాయితీని పొందువారు మరియు THMP లేదా నిర్వహించబడిన మెడికెయిడ్ చెల్లింపుదారుని నుండి నిర్ణయించిన దావా అందుకునేవారు.

b. **రాయితీ చేయబడిన సంరక్షణ:**

i. ప్రస్తుత సమాఖ్య పేదరిక మార్గదర్శకాల ప్రకారం వార్షిక కుటుంబ ఆదాయం రెండు వందల శాతం (200%)కన్నా ఎక్కువ కానీ నాలుగు వందల కన్నా (400%) తక్కువ గల రోగులు/వ్యక్తులు బీమా రోగులకు అమౌంట్ జనరల్లీ బిల్డ్ (AGB) కు చార్జీల రాయితీకి అర్హులు కావచ్చు.

ii. రోగుల ఆసుపత్రి బిల్లులపై తిరిగి చెల్లించాల్సిన బాకీ అకౌంట్ బ్యాలెన్స్ గల వారు ఈ క్రింది ప్రాతిపదికను కలిగి ఉంటే రాయితీకి అర్హులు కావచ్చు: 1) బ్యాలెన్స్ వ్యక్తి యొక్క వార్షిక స్థూల ఆదాయం కన్నా పది శాతం (10%) ఎక్కువ ఉంటే; 2) మిగిలిన బిల్ బ్యాలెన్స్ మొత్తం లేదా దానిలో భాగాన్ని చెల్లించలేకపోతే; మరియు 3) బిల్ బ్యాలెన్స్ కనీసం $5,000 ఉంటే. ఈ పరిస్థితులలో, అర్హత నిర్ధారణ చేయడానికి సంబంధించి రోగి లేదా హామీదారు FAP ప్రక్రియకు సహకరించాలని మరియు వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం మరియు డాక్యుమెంటేషన్ ఇవ్వవలసిందిగా ఆశించబడుతోంది. ఒకవేళ ఆమోదించబడితే మిగిలిన అవుట్‌స్టాండింగ్ అకౌంట్ బ్యాలెన్స్‌ల కొరకు రోగి తన కుటుంబం యొక్క వార్షిక స్థూల ఆదాయంలో పది శాతానికి మించకుండా లేదా AGB రాయితీ వర్తించిన మీదట ఏది తక్కువో అది లేదా రోగి ఆర్థిక స్థితికి ఏది అత్యధిక ప్రయోజనకరమైతే ఆ మొత్తాన్ని చెల్లించవలసిన బాధ్యతను కలిగి ఉంటారు.

4. *ముందస్తు అర్హత*: క్రింద జాబితా చేసిన ఏదైనా ఒక ప్రాతిపదిక చూపిన మీదట బీమా చేయని రోగులు అర్హులుగా నిర్ధారించబడవచ్చు. కనీసం ఒక ప్రాతిపదిక అయినా చూపబడితే, ఆదాయం యొక్క వేరొక రుజువును అడగబోరు. రోగి యొక్క కుటుంబ ఆదాయం FPL కన్నా రెండు రెట్లు తక్కువ మరియు రోగి వైద్యపరంగా అవసరమైన చార్జీలకు వంద శాతం (100%) తగ్గింపుకు అర్హులు అని క్రింది జాబితా చూపుతుంది. బీమా చేయని రోగికి ముందస్తు అర్హత స్క్రీనింగ్ అనేది వైద్యపరంగా అవసరమైన సర్వీసులను అందుకున్న తర్వాత సాధ్యమైనంత

త్వరగా మరియు ఆ సర్వీసుల కొరకు ఏదైనా బిల్లు యొక్క జారీకి ముందుగా పూర్తి చేయబడాలి. సంభావ్య ముందస్తు అర్హత గురించి తెలియజేయబడినపుడు, ముందస్తు అర్హత సమీక్ష ప్రక్రియ పూర్తి చేస్తున్న వ్యవధిలో ముప్పయి (30) రోజుల వరకు MHHS ఎవరైనా రోగి యొక్క స్టేట్‌మెంట్ నిలిపి ఉంచుతుంది. మూడవ పక్షం బీమా గల రోగులు (మెడికెయిడ్ వంటి రాష్ట్ర లేదా స్థానిక సహాయత ప్రోగ్రాంలు కాకుండా) ముందస్తు అర్హతకు పరిగణించబడరు మరియు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తును ఇవ్వవలసి ఉంటుంది.

a. ఈ క్రింది ప్రాతిపదికను కలిగి ఉన్న బీమా లేని రోగులు అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన చార్జీలకు ఒక వంద శాతం (100%) తగ్గింపుకు ద్వారా అర్హత కలిగి ఉండేవారిగా పరిగణించబడతారు:

   i. నిరాశ్రయులు లేదా నిరాశ్రయ క్లినిక్ నుండి రక్షణ అందుకున్నవారు;
   ii. మహిళల, శిశువుల మరియు పిల్లల ప్రోగ్రాంలలో పాల్గొనేవారు (WIC);
   iii. ఫుడ్ స్టాంప్ అర్హత;
   iv. సప్లిమెంటల్ న్యూట్రీషన్ అసిస్టెన్స్ ప్రోగ్రాం (SNAP);
   v. ఇతర రాష్ట్ర లేదా స్థానిక సహాయక ప్రోగ్రాంలకు అర్హత గలవారు (ఉదా., మెడికెయిడ్ స్పెండ్-డౌన్);
   vi. చెల్లుబాటయ్యే చిరునామాగా తక్కువ ఆదాయం/రాయితీ గృహసౌకర్యం అందించబడినవారు;
   vii. వైద్య సేవల కొరకు నిధుల మంజూరు సహాయం యొక్క రసీదు;
   viii. రోగి తరపున ఎవరూ స్పందించలేని మానసిక అశక్తత;
   ix. ఇటీవలి వ్యక్తిగత దివాలా;
   x. కారాగారంలో కారాగారవాసం;
   xi. రోగి యొక్క ఆస్తి ఏదో తెలియకుండా అతను మరణించడం; లేదా
   xii. ఒక ఎలక్ట్రానింగ్ స్కోరింగ్ మోడల్ ద్వారా నిర్ధారించిన విధంగా (క్రింద వివరించబడింది).

b. **ఎలక్ట్రానింగ్ స్కోరింగ్ మోడల్:** అర్హతను నిర్ధారించడానికి అవసరమైన ఆర్థిక డాక్యుమెంటేషన్ బీమాలేని రోగి లేదా హామీదారు ఇవ్వకపోతే లేదా FAP దరఖాస్తును పూర్తి చేయకపోతే, ఒక ఎలక్ట్రానిక్ స్కోరింగ్ మోడల్ (ESM) ఉపయోగించి అకౌంటు

స్కీన్ చేయబడుతుంది, ఇది ఆర్థిక తరగతి, గత ఛారిటీ సర్దుబాటు, ఉద్యోగం, జిప్ కోడ్, వయసు, చెల్లింపు చరిత్ర, గత రికవరీ చేయని రుణం, అకౌంట్ బ్యాలెన్స్ మరియు అడ్మిట్ స్కోర్ చేర్చడానికి ప్రాతిపదికపై ఆధారపడి స్కోర్లను తీస్తుంది. ఒకవేళ ESM స్కోర్ ఒక అధిక సంభావ్యతను సూచిస్తే, అకౌంట్ FAP కి అర్హత సాధిస్తుంది, బీమా చేయని అకౌంట్ ఈ FAP కి అనుగుణంగా ముందస్తుగా ఆమోదించబడిన FAP రాయితీకి నిర్ణయించబడుతుంది.

5. *అర్హత సమయ వ్యవధి:*

    a. బీమా లేని రోగులకు, ఆర్థిక సహాయం మరియు ముందస్తు అర్హత నిర్ధారణలు అన్ని ఓపెన్ సెల్ఫ్-చెల్లింపు బ్యాలెన్సులు మరియు ప్రస్తుత సంరక్షణ ఘటన పునరావృతమయ్యే ప్రభావం ఉంటుంది. రోగి యొక్క అర్హత, ప్రొసీజర్ సెక్షన్ 3 లో పేర్కొన్న అంశాలపై ఆధారపడి నిర్ణయించబడుతుంది మరియు త్వరిత లేదా సకాలంలో చెల్లింపులు చేయడం కోసం ప్రతికూలంగా ఉండదు. దానితోపాటు, ఆర్థిక సహాయం దరఖాస్తును పూర్తి చేసిన రోగులకు రోగి నుండి తదుపరి చర్య అవసరం లేకుండానే రాబోయే ఆరు నెలలకు అదనపు ఆర్థిక సహాయం జారీచేయబడుతుంది. ఆరు (6) నెలల వ్యవధిలో కలిగే రోగి యొక్క ఆర్థిక స్థితిలో వచ్చిన ఏవైనా వస్తురూపేణా మార్పులను రోగి MHHS కు తెలియజేస్తారు, ఇది ఈ మార్పు జరిగిన ముప్పయి (30) రోజుల లోపల ఆర్థిక సహాయం యొక్క అర్హతను ప్రభావితం చేయవచ్చు కుటుంబ ఆదాయంలో వస్తురూపేణా అభివృద్ధిని తెలియజేయుటలో రోగి యొక్క వైఫల్యము, అభివృద్ధి జరిగిన తర్వాత MHHS ద్వారా ఆర్థిక సహాయం యొక్క ఏదైనా నిబంధనను రద్దు చేయవచ్చు.

6. *అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసులు*: ఒక ఆసుపత్రి సెట్టింగ్‌లో అందించే అత్యవసర లేదా వైద్యపరంగా అవసరమైన సర్వీసులకు ఆర్థిక సహాయం పరిమితం చేయబడింది. రోగి యొక్క చెల్లించే సామర్థ్యానికి సంబంధం లేకుండా, అత్యవసర వైద్య స్థితులకు చికిత్సకు సంబంధించి సమాఖ్య లేదా రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా MHHS యొక్క బాధ్యతలు లేదా ఆచరణలను మార్చడానికి ఈ సెక్షన్ లో ఏదియునూ ఉద్దేశించబడలేదు.

7. *దరఖాస్తు ప్రక్రియ*

a. *ఎలా దరఖాస్తు చేయాలి:* జతపరచవలసిన డాక్యుమెంటేషన్‌తో పాటు ఆర్థిక సహాయం దరఖాస్తు పూర్తి చేయబడి, సమర్పించబడాలి. క్రింది MHHS వెబ్‌సైట్ లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి దరఖాస్తు యొక్క ఉచిత కాపీలు అందుబాటులో ఉన్నాయి: http://www.memorialhermann.org/financialassistanceprogram/. అత్యవసర విభాగం మరియు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ప్రదేశాలలో ఉచిత పేపర్ కాపీలు కూడా అందుబాటులో ఉంటాయి. మెయిల్ లేదా 713-338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవడం ద్వారా కూడా ఉచిత పేపర్ కాపీలను పొందవచ్చు.

b. దరఖాస్తుదారులు పూర్తి చేసిన దరఖాస్తును మరియు జతపరచిన డాక్యుమెంట్లతో ఆసుపత్రి యొక్క ఆర్థిక కౌన్సెలర్ కు పంపవచ్చు లేదా వాటిని ఈ క్రింద తెలిపిన చిరునామాకు మెయిల్ చేయవచ్చు. సమాచార డెస్క్ కు వెళ్ళి ఆర్థిక కౌన్సెలర్ తో మాట్లాడాలని అడగడం ద్వారా రోగులు ఆసుపత్రి ఆర్థిక సహాయ కౌన్సెలర్ ను కనుగొనవచ్చు. దరఖాస్తు ప్రక్రియ, దరఖాస్తు నింపడంలో సహాయం లేదా సమర్పించబడిన దరఖాస్తు యొక్క స్థితిని తెలుసుకోవడానికి గల సందేహాల కొరకు సహాయం చేయడానికి ఆసుపత్రి ఆర్థిక కౌన్సెలర్లు వ్యక్తిగతంగా ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉంటారు లేదా మీరు 713-338-5502 లేదా 1-800-526-2121కి కాల్ చేసి, 5ని ఎంచుకోవచ్చు.

c. పూర్తి చేసిన దరఖాస్తులను ఎక్కడికి పంపాలి:

Memorial Hermann Health System

Attn: Financial Assistance

909 Frostwood

Suite 3:100

Houston, Texas 77024

-లేదా-

ఫ్యాక్స్: 713-338-6500

d. ఆర్థిక సహాయం లేదా ముందస్తు అర్హతను పరిగణనలోకి తీసుకోవలసిన అభ్యర్థనలు ఈ క్రింద పేర్కొన్న వ్యక్తులలో ఎవరిచే అయినా దరఖాస్తు వ్యవధి లోపున

ప్రారంభించబడవచ్చు: (i) రోగి లేదా హామీదారు; (ii) రోగి లేదా హామీదారు యొక్క ప్రతినిధి; (iii) రోగి/దరఖాస్తుదారు తరపున MHHS యొక్క ప్రతినిధి (iv) రోగిని చూస్తున్న వైద్యులు.

e. ఈ FAP లో ఎక్కడైనా సరే ఇతరత్రా పేర్కొన్న పరిగణనలతో సంబంధం లేకుండా, ఆర్థిక సహాయం దరఖాస్తు ప్రక్రియలో సహకరించడం మరియు పూర్తిగా పాల్గొనే బాధ్యత రోగిది అయి ఉంటుంది. ఇందులో ఏదేని అందుబాటులో గల మూడవ పక్షం ఆరోగ్య కవరేజి గురించిన సమాచారం అందించడం; ప్రభుత్వ లేదా ఇతర ప్రోగ్రాంల (ఉదా. మెడికేర్, మెడికెయిడ్, మూడవ పక్షం బాధ్యత, క్రైమ్ బాధితుల నిధులు మొదలైనవి) ద్వారా నిధుల కొరకు దరఖాస్తు చేయడానికి అవసరమైన అన్ని డాక్యుమెంటేషన్ మరియు సర్టిఫికేషన్స్ సమయానుసారంగా నేరుగా అందించడం లేదా ఇతర ఆర్థిక సహాయం కొరకు రోగి యొక్క అర్హతను నిర్ధారించడం ఉన్నాయి. అలా చేయడంలో వైఫల్యం రోగి యొక్క ఆర్థిక సహాయం దరఖాస్తు యొక్క పరిగణనపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. MHHS యొక్క దృష్టికి బలవంతపు పరిస్థితులు తీసుకురాబడితే తప్ప, MHHS యొక్క అభ్యర్థన లోపల ముప్పయి (30) రోజులలో సమాచారం, సర్టిఫికేషన్ మరియు డాక్యుమెంట్స్ ఇవ్వాల్సి ఉంటుందని రోగులను అడుగుతారు. ముందస్తు అర్హత సందర్భంలో మినహా, ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తును రోగి (లేదా హామీదారు/ప్రతినిధి) పూర్తి చేయాలి మరియు సంతకం చేయాలి.

f. ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసే ప్రక్రియలో ఆర్థిక కౌన్సెలర్ దరఖాస్తుదారుకు సహాయం చేయగలుగుతారు. ఒకవేళ రోగి మరణిస్తే, మరియు బాధ్యత గల వ్యక్తి గుర్తించబడకపోతే, అందుబాటులో గల సమాచారం మరియు డాక్యుమెంట్లను ఉపయోగించి MHHS ప్రతినిధి అభ్యర్థనను ఉత్పన్నం చేయవచ్చు మరియు దరఖాస్తును పూర్తి చేయవచ్చు.

8. *కుటుంబ ఆదాయం*:

a. కుటుంబ ఆదాయం నిరూపించడానికి, ఒకవేళ రోగికి అట్టి పత్రాలు అందుబాటులో ఉంటే గనుక, ఈ క్రింది పత్రాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాటిని అందించవచ్చు. రోగి

యొక్క కుటుంబంలో ఒకరు కన్నా ఎక్కువ మంది ఉద్యోగం చేస్తున్న వ్యక్తులు ఉంటే, ప్రతీ వ్యక్తి క్రింది వాటిలో నుండి ఒకటి లేదా ఎక్కువ డాక్యుమెంట్లను ఇవ్వవలసి ఉంటుంది.

i. అత్యంత ఇటీవల ఫైల్ చేసిన సమాఖ్య ఆదాయ పన్ను రిటర్న్;
ii. అత్యంత ఇటీవలి W-2 మరియు 1099 ఫారములు;
iii. అత్యంత ఇటీవలి పే స్టబ్ (లేదా వర్తిస్తే, నిరుద్యోగ స్టేట్‌మెంట్, సామాజిక భద్రత లేఖ మొదలైనవాటి కాపీ);
iv. నగదు రూపంలో చెల్లించబడితే యజమాని నుండి స్టేట్‌మెంట్; లేదా
v. కుటుంబ ఆదాయం గురించి మూడవ పక్షం నుండి ఏదైనా ఇతర పరిశీలన.

b. ఒకవేళ పైన జాబితా చేసిన ప్రతీ కుటుంబ సభ్యుని (రోగితో సహా) లేదా సర్టిఫికేషన్‌పై సంతకం చేసినవారి ఆదాయాన్ని తెలిపే డాక్యుమెంట్లలో కనీసం ఒకటి ఇచ్చినా మరియు సర్టిఫికేషన్‌పై సంతకం చేసిన రోగి అట్టి డాక్యుమెంట్లు రోగి ఇవ్వలేకపోయినా డాక్యుమెంటేషన్ అందించడంలో విఫలమైన దానిని బట్టి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు అసంపూర్ణంగా భావించబడదు.

c. ముందస్తు అర్హత గల రోగి విషయములో మినహా, దరఖాస్తుదారు అప్లికేషన్ సర్టిఫికేషన్ పై సంతకం చేయాలి. దరఖాస్తుదారు వస్తురూపేణా తప్పుడు సమాచారం ఇచ్చారని తర్వాత ఇచ్చిన రుజువులు నిరూపిస్తే MHHS నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవచ్చు లేదా సవరించవచ్చు.

*అదనపు డాక్యుమెంటేషన్*: MHHS యొక్క FAP కొరకు ఆస్తులు లేదా ఖర్చుల డాక్యుమెంటేషన్ అవసరం లేదు. అయినప్పటికీ, ఈ FAP కి అనుగుణంగా అర్హులయ్యే మొత్తాలకు సమానంగా లేదా ఎక్కువగా గల ఆర్థిక మొత్తాల కొరకు అభ్యర్థన మద్దతు కొరకు ఆర్థిక ఇబ్బందిని చూపే ఆస్తులు, ఖర్చులు ఆదాయం, బాకీ ఉన్న బకాయిలు లేదా ఇతర పరిస్థితుల గురించి అదనపు డాక్యుమెంటేషన్ అందించడానికి దరఖాస్తుదారులు ఎంచుకోవచ్చు.

9. *తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచారం*: ఒకవేళ, మెడికల్ ఖర్చులు చెల్లించే సామర్థ్యాన్ని గురించి దరఖాస్తుదారు ఉద్దేశపూర్వకంగా తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే సమాచారాన్ని అందించినట్లు నిర్ధారించబడితే, MHHS దరఖాస్తుదారు యొక్క ప్రస్తుత లేదా భవిష్యత్

దరఖాస్తులను తిరస్కరించవచ్చు. దురుద్దేశము లేకుండా తప్పుడు సమాచారం అందించియున్న పక్షములో, సరైన సమాచారం అందించిన తర్వాత దాని ఆధారంగా MHHS నిర్ణయం తీసుకుంటుంది. ఉద్దేశపూర్వకంగా రోగి అందించిన తప్పుడు సమాచారంపై ఆధారపడి ఒకవేళ ఆర్థిక సహాయం మంజూరు చేయబడియున్నట్లయితే, ముందుగా మంజూరు చేయబడిన ఆర్థిక సహాయాన్ని MHHS రద్దు చేయవచ్చు, ఆ ఉదంతములో రోగి నుండి చెల్లింపును లేదా బాకీ ఉన్న ఏదైనా మొత్తాన్ని తిరిగి పొందడానికి MHHS కు చట్టపరమైన అన్ని హక్కులు ఉంటాయి. ఒకవేళ తప్పుడు సమాచారం అందించడం అనేది ఉద్దేశపూర్వకంగా కాకపోతే, సరిచేయబడిన సమాచారం ప్రకారం MHHS నిర్ణయాన్ని సవరిస్తుంది.

**అంతర-సూచనలు:**

రోగి బదిలీ పాలసీ (EMTALA మరియు టెక్సాస్ బదిలీ చట్టం అన్వయింపు)

ఆర్థిక సహాయం వాడుక భాష సారాంశం

ఆర్థిక సహాయం దరఖాస్తు

బిల్లింగ్ మరియు కలెక్షన్స్ పాలసీ

**<u>ఎగ్జిబిట్స్:</u>**

ఎగ్జిబిట్ A – సాధారణంగా బిల్ చేసిన మొత్తాల లెక్కింపు

ఎగ్జిబిట్ B – సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు

*తరువాతి పేజీలో కొనసాగింపు*

## ఎగ్జిబిట్ A - అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ కాలికులేషన్

అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ అనేది, అత్యవసరమైన లేదా వైద్యపరమైన సర్వీసుల కోసం మెడికేర్ ఫీజు కొరకు MHHS ఉపయోగించే బిల్లింగ్ మరియు కోడింగ్ ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. మెడికేర్ నుండి మొత్తం అనుమతించదగిన చెల్లింపు, అటువంటి క్లెయిముల కొరకు బిల్లు చేయబడే మొత్తం చార్జీలచే భాగించబడుతుంది, మరియు AGB శాతమును లెక్కించుటకు గాను వచ్చిన ఆ సంఖ్య 1 నుండి తీసివేయబడుతుంది.

**IP (ఇన్‌పేషెంట్) కొరకు AGB % = మెడికేర్ IP అనుమతించిన చెల్లింపు/ మెడికేర్ IP మొత్తం ఛార్జీలు**

**OP (ఔట్ పేషెంట్) కొరకు AGB % = మెడికేర్ OP అనుమతించిన చెల్లింపు/ మెడికేర్ OP మొత్తం ఛార్జీలు**

వార్షిక ప్రాతిపదికన, ఒక్కొక్క ఆసుపత్రికి AGB విడిగా లెక్కించబడుతుంది, ఐతే, MHHS ఆసుపత్రులు అన్నియునూ ఆసుపత్రులన్నింటిలోనూ అతితక్కువ AGB శాతమును అవలంబిస్తాయి.

| సౌకర్యాలు | ఇన్‌పేషెంట్ | ఔట్ పేషెంట్ |
|---|---|---|
| Memorial Hermann Greater Heights Hospital | 27% | 11% |
| Memorial Hermann – Texas Medical Center | 21% | 11% |
| Memorial Hermann Katy Hospital | 25% | 10% |
| Memorial Hermann Rehabilitation Hospital – Katy | 37% | 12% |
| Memorial Hermann Memorial City Medical Center | 25% | 13% |
| Memorial Hermann Northeast Hospital | 28% | 12% |
| Memorial Hermann Southeast Hospital | 27% | 11% |
| Memorial Hermann Southwest Hospital | 25% | 14% |
| Memorial Hermann Sugar Land Hospital | 25% | 11% |
| Memorial Hermann The Woodlands Medical Center | 27% | 12% |
| TIRR Memorial Hermann | 28% | 16% |
| University Place | 49% | N/A |

2021 ఆర్థిక సంవత్సరము (జూలై 2020 – జూన్ 2021) AGB మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

**అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ OP: 10%**

**అమౌంట్స్ జనరల్లీ బిల్డ్ IP: 21%**

*తరువాతి పేజీలో కొనసాగింపు*

## ఎగ్జిబిట్ B – సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు

సమాఖ్య పేదరిక మార్గదర్శకాలకు మార్పులు చేయబడినప్పుడు స్థూల నెలసరి ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక పునస్సమీక్షించబడింది. పట్టిక సంవత్సరానికి ఒకమారు అప్‌డేట్ చేయబడుతుంది.

స్థూల నెలసరి ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక అనగా, ఈ FAP క్రింద ఆర్థిక సహాయం అర్హతను నిర్ణయించుటలో MHHS ఉపయోగించే ప్రస్తుత ఆదాయ పట్టిక.

స్థూల నెలసరి కుటుంబ ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక అనేది, సంబంధిత ప్రభుత్వ సంస్థలచే సమయ సమయానికీ చేయబడే సవరణల ప్రకారము సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు మరియు ది Harris County Hospital District అర్హత పట్టిక మీద ఆధారపడి ఉంటుంది మరియు సమీక్ష కోసం సదరు పట్టిక ఇక్కడ అందుబాటులో ఉంది.

దయచేసి ఈ క్రింది పట్టిక చూడండి:

| **Memorial Hermann Health System**<br>స్థూల ఆదాయ ఆర్థిక సహాయం అర్హత పట్టిక | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 2021 సమాఖ్య పేదరిక మార్గదర్శకాలు (FPG)<br>స్థూల వార్షిక లేదా నెలవారీ ఆదాయము కుటుంబ సైజును బట్టి ఆర్థిక సహాయానికి అర్హతగా ఉంటుంది. | | | | | | |
| | FPG యొక్క 100% | | FPG యొక్క 200% | | FPG యొక్క 400% | |
| కుటుంబ సైజు | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము | వార్షిక ఆదాయము | నెలసరి ఆదాయము |
| 1 | $12,880 | $1,073 | $25,760 | $2,147 | $51,520 | $4,293 |
| 2 | $17,420 | $1,452 | $34,840 | $2,903 | $69,680 | $5,807 |
| 3 | $21,960 | $1,830 | $43,920 | $3,660 | $87,840 | $7,320 |
| 4 | $26,500 | $2,208 | $53,000 | $4,417 | $106,000 | $8,833 |
| 5 | $31,040 | $2,587 | $62,080 | $5,173 | $124,160 | $10,347 |
| 6 | $35,580 | $2,965 | $71,160 | $5,930 | $142,320 | $11,860 |
| 7 | $40,120 | $3,343 | $80,240 | $6,687 | $160,480 | $13,373 |
| 8 | $44,660 | $3,722 | $89,320 | $7,443 | $178,640 | $14,887 |
| *8 మంది కన్నా ఎక్కువ ఉన్న ఇండ్ల కొరకు: ప్రతీ అదనపు వ్యక్తికి $4,540 చేర్చండి.* | | | | | | |